క్లుప్తంగా

ముత్యాల అలంకరణలో వాసవీమాత

గద్వాలన్యూటౌన్: ఆషాడమాసం పురస్కరించుకొని స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శుక్రవారం అమ్మవారిని ముత్యాలతో అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి సారె సమర్పించారు. కుంకుమార్చనలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం కార్యదర్శి మధుమతి, ప్రధాన కార్యదర్శి ధరూర్ రవళి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బిలకంటి ఆలూరు రాము తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

అలంపూర్ రూరల్: మండలంలోని క్యాతూర్ పీహెచ్‌సీలో శుక్రవారం గర్భిణులకు వైద్యాధికారి డాక్టర్ ప్రసూనరాణి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు.

దోమల నివారణకు చర్యలు

అలంపూర్ రూరల్: దోమల నివారణకు చర్యలు తీసుకుంటామని నోడల్ అధికారి బాలీశ్వరయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని క్యాతూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డ్రైడే సందర్భంగా లార్వా సర్వే చేపట్టారు. కార్యక్రమంలో వైద్యాధికారి ప్రసూనరాణి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటబీమాకు దరఖాస్తు చేసుకోండి

మానవపాడు: సాగు చేసిన పంటలకు బీమా చేసుకోవాలని వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పత్తి పంటకు జూలై 15వ తేదీలోగా, వరికి ఆగస్టు 14వ తేదీలోగా, మిరప, మొక్కజొన్న, కంది, సోయాబీన్ పంటకు జూలై 31వ తేదీ వరకు ప్రీమియం చెల్లించేందుకు గడువు ఉందని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం

గద్వాల క్రైం: వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటామని వైద్యులు రాజు, ఇర్షాద్‌లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంజేపీటీబీసీ రెసిడెన్సియల్ స్కూల్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది రామకృష్ణ, ఏంజెల్, విజయభాస్కర్ తదితరులు ఉన్నారు.

సప్లిమెంటరీ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ధరూరు: మండలంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం వెలువడిన 10వ తరగతి సప్లిమెంటరీ ప్రతిభ చాటారు. 55 మంది విద్యార్థులకు 45 మంది ఉత్తీర్ణులయ్యారని జీహెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 96.5 శాతం చేరిందని వివరించారు.

క్షయ నివారణకు చర్యలు

గద్వాల క్రైం: క్షయ నివారణకు వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని వైద్యులు భాను కిరణ్, కిరణ్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. గురువారం జమ్మిచెడ్‌లో క్షయ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రోగులకు వివరించారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జ్ వైద్యాధికారి శశికళను కలిసి జిల్లాలోని క్షయ వ్యాధి గ్రస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సిద్ధప్ప, శ్రీనివాసులు ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

గద్వాల అర్బన్: పాత పెన్షన్ సాధనకు ఈనెల 16న అలంపూర్ నుంచి ప్రారంభమైయ్యే సంకల్ప రథయాత్ర నిర్వహించనున్నట్లు సీపీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం, విద్యాశాఖ, పంచాయతీ రాజ్, ఫైర్ డిపార్ట్‌మెంట్, ఆరోగ్యశాఖ కార్యాలయం, వ్యవసాయ, సాంకేతిక శాఖ, కలెక్టరేట్ ప్రాంగణంలోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సమక్షంలో యాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

బస్సు సర్వీస్ పునరుద్ధరణపై హర్షం

అయిజ: మండలంలోని చిన్న తాండ్రపాడుకు శుక్రవారం ఆర్టీసీ బస్సు సర్వీస్ పునరుద్ధరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నాయకుడు చాంద్ బాషా రూ. 5000 వెచ్చించి ఉచితంగా విద్యార్థులకు బస్ పాసులు అందించారు. దీంతో చాంద్‌బాషాను గ్రామస్తులు శాలువాతో సత్కరించారు.

పంచాయతీ ఆదాయంపై ఆరా

మానవపాడు: డి–పొడి చెత్తను వేరుచేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలు, పొడి చెత్త సేకరణ ద్వారా గ్రామ పంచాయతీకి వచ్చిన ఆదాయంపై స్వచ్ఛభారత్ మిషన్ ప్రత్యేక అధికారి మహబూబ్‌నగర్ శ్రీరమణ ఆరా తీశారు. శుక్రవారం మండలంలోని చంద్రశేఖర్‌నగర్, కలుకుంట్ల, చెన్నిపాడు, పెద్దపోతులపాడు గ్రామాలను ఆయన సందర్శించారు. ఆయా గ్రామాలలోని పంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామాలలోని తడి, పొడి చెత్త ద్వారా ఎంత ఆదాయం వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకట్‌రెడ్డి, ఎంపీఓ ఆంజనేయరెడ్డి, సర్పంచ్ ఆత్మలింగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఏపీఎం, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.



మల్దకల్‌లో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి హరీష్



ధరూరు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట..



రాజోళిలో..

కొనసాగుతున్న సమ్మె

జిల్లా వ్యాప్తంగా రెండోరోజు శుక్రవారం పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగింది. ఆయా మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట సమ్మె నిర్వహిస్తున్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం గుర్తించి తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వాలన్నారు. వైఎస్సార్‌టీపీ, ఐఎఫ్‌టీయూ, పీడీఎస్‌యూ, కేవీపీఎస్, ఏఐటీయూసీ నాయకులు వారికి మద్దతు తెలిపారు.

– సాక్షి, నెట్‌వర్క్



వడ్డేపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

దేశానికే తెలంగాణ ఆదర్శం



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

రాజోళి: సంక్షేమ పథకాల అమలులో దేశానికే తెలంగాణ ఆదర్శం నిలిచిందని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శుక్రవారం మండలంలోని నసనూర్‌లో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డీఎస్ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రేణుక, మూగెన్న, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

అలంపూర్: అయిజ మున్సిపాలిటీకి చెందిన ఇమ్మాన్యుయేల్‌కు సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి రూ.42 వేలు మంజూరయ్యాయి.శుక్రవారం అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అబ్రహం లబ్ధిదారుడికి చెక్కును అందజేశారు.

రైతు సంఘం సేవలు వినియోగించుకోవాలి

రాజోళి: రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా రైతులకు ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరుతున్నాయని ఆ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మండడలంలోని తూర్పుగార్లపాడులో రైతు ఉత్పత్తిదారుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన రైతులకు సంఘం ద్వారా అందుతున్న సేవలను వివరించారు. సంఘం సభ్యులకు షేర్ సర్టిఫకెట్లను అందజేశారు. పరదలు, తైవాన్ పంపులు, లింగార్షక బుట్టలను రైతులకు అందుబాటులో ఉంచామని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



సర్టిఫికెట్లను అందజేస్తున్న సంఘం సభ్యులు

కార్యక్రమంలో సర్పంచ్ శేషమ్మ, రాజు, ఇబ్రహీం, సోమేశ్వర్ రెడ్డి, ఉపేంద్ర, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలతో పనులు చేయించొద్దు

మల్దకల్: బడిఈడు పిల్లలతో పొలం పనులు చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీసీఎస్ ఎస్ఐ కేశవరావు, లేబర్ అధికారి మోహిన్‌పాషా, ఐసీడీఎస్ సురేష్‌లు హెచ్చరించారు. శుక్రవారం మల్దకల్, ఎల్కూరు గ్రామాల్లోని హోటళ్లు, వెల్డింగ్ దుకాణాలు, ఇటుకల బట్టీలు, వ్యవసాయ పొలాలను వారు తనిఖీ చేశారు. బడిఈడు పిల్లలను పనుల్లో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన

గద్వాల అర్బన్: కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆరోపిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు బల్గెర నారాయణ్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. ప్రజలతో ఎన్నుకోబడిన ఎంపీ రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కార్యక్రమంలో జమాల్, కిఫాయత్, రాము, జహంగీర్, ఖాజా, వీరేష్, మైనుద్దీన్ తదితరులు ఉన్నారు.

కరపత్రాల విడుదల

శాంతినగర్: పట్టణంలో ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కపపత్రాలను ఆపార్టీ నాయకులు శుక్రవారం విడుదల చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో శనివారం వేడుకలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్ మహరాజ్, నాగేంద్ర, నరేష్, శివ, భాస్కర్, రాముడు, మహేష్ మహరాజ్‌లు పాల్గొన్నారు.

ఎస్‌ఐలు బాధ్యతల స్వీకరణ

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల ఎస్‌ఐగా శుక్రవారం అశోక్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. వనపర్తి డీసీఆర్‌బీ నుంచి ఇటిక్యాల పీఎస్‌కు బదిలీపై వచ్చినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మానవపాడు: మండల ఎస్‌ఐగా రాము కొందురు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వనపర్తి డీసీఆర్‌బీ నుంచి బదిలీపై వచ్చారు.

రాజోళి: ఎస్‌ఐగా ఎంఏ ఖాదర్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. నారాయణపేటజిల్లా వీఆర్ నుంచి బదిలీపై వచ్చారు.

మల్దకల్: మండల ఎస్‌ఐగా కల్యాణ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఎస్‌ఐ కల్యాణ్‌కుమార్ ఆదిశిలా క్షేత్రమైన స్వయంభూ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ రాజారెడ్డి, వైస్ ఎంపీపీ పెద్దవీరన్న, నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌ఐ బదిలీ

ధరూరు: మండల సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కర్ణె శేఖర్‌రెడ్డి శుక్రవారం బదిలీ అయ్యారు. గద్వాల ఎస్పీ కార్యాలయంలో వీఆర్‌లో విధులు నిర్వర్తిస్తున్న శివానందగౌడ్ మండల ఎస్‌ఐగా బాధ్యతలు తీసుకుంటారని పోలీసులు తెలిపారు.

సస్యరక్షణతో అధిక దిగుబడి

గట్టు: రైతులు సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులను సాధించవచ్చని బోయలగూడెం వ్యవసాయ విస్తీర్ణ అధికారి భక్తవత్సల అన్నారు. శుక్రవారం బోయలగూడెం రైతు వేదికలో పత్తిలో ఎర్ర పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుమతి, రైతులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి

అలంపూర్ రూరల్: నడిగడ్డ ప్రాంత సీడ్ రైతులను ఆదుకోవాలని జోగుళాంబ తెలంగాణ రైతు సఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేసినట్లు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీకే ఈదన్న తెలిపారు. కార్యక్రమంలో సాగర్ శోభన్, ఈదన్న, నర్సింహ, శివయ్య ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

పే స్కేల్ వర్తింపజేయాలి

గట్టు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉపాధి ఉద్యోగులకు ప్రభుత్వం పే స్కేల్ వర్తింపజేయాలని జెడ్పీటీసీ బాసు శ్యామల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బల్గెరలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెడ్పీటీసీ మాట్లాడుతూ ఉపాధి హామి పథకంలో ఉద్యోగులు 18 ఏళ్లుగా పని చేస్తున్నారని, గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించడంలో ఉపాధి ఉద్యోగుల పాత్ర చాలా ఉందన్నారు. ఉపాధి ఉద్యోగుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు.

ఇసుక అక్రమ తరలింపుపై పట్టింపేదీ?



రాజోళి: తుంగభద్ర నది నుంచి వారం రోజుల నుంచి పట్ట పగలే అక్రమంగా ఇసుతక తరలిస్తున్నారని స్థానికులు తెలిపారు. ప్రభుత్వ పనులకు జిల్లా కలెక్టర్ కొన్ని వాహనాలకు అనుమతి ఇవ్వడంతో ఇదే అదునుగా భావించి కొందరు అనుమతి కన్నా ఎక్కువగా ఇసుకను తరలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులకు తెలిసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు పేర్కొన్నారు. ఇసుక తరలింపునకు ట్రాక్టర్లకు అనుమతులు ఇస్తే బొలేరో వాహనాలు ఇసుకను తరలించడం ఏంటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారం రోజులుగా స్టేషన్‌లో ఎస్‌ఐ సెలవులో ఉండటంలో అక్రమార్కులకు అంతేలేకుండా పోతోంది. అధికారులు ఇకనైనా వారిపై చర్యలు తీసుకుని డంపులను సీజ్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఏఎస్‌ఐకి అభినందన

గట్టు: ఏఎస్‌ఐ విధులు నిర్వర్తిస్తున్న రాంచందర్‌జీకి ఎస్‌ఐగా పదోన్నతి పొందాడు. దీంతో శుక్రవారం ఎస్‌ఐ నందికర్, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవయ్య, వెంకటేష్, కానిస్టేబుళ్లు నర్సింహులు, రమేష్, హరికుమార్, ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గట్టు: మండలంలోని నల్లగట్టు తండాకు చెందిన ముడావత్ తుల్జానాయక్ (54) కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్‌ఐ నందికర్ వివరాల ప్రకారం నల్లగట్టుతండాకు చెందిన తుల్జా నాయక్ మానసిక స్థితి సరిగా లేదు. ఈ నెల 5న కుటుంబ సభ్యులు వ్యవసాయ పనులకు వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమి సంహారక మందు తాగాడు. బాధిత కుటుంబసభ్యులు అతడిని గద్వాల ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో కర్నూలు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య కిష్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.


వ్యక్తిపై దాడి: కేసు నమోదు

ఉండవెల్లి: మండలంలో అలంపూర్ చౌరస్తాలోని వెల్డింగ్ దుకాణంలో అలంపూర్ మండలం లింగన్‌వాయి గ్రామానికి చెందిన నంద్యాల బలరాముడుపై అదే గ్రామానికి చెందిన సుద్దుల కృష్ణ దాడి చేశాడు. శుక్రవారం బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏఎస్‌ఐ అయ్యన్న కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నష్టపరిహారం చెల్లించాలని వినతి

గద్వాల అర్బన్: నడిగడ్డ ప్రాంతంలో ఎర్రతెగులు సోకి పంట నష్టపోయిన సీడ్‌పత్తి విత్తన రైతులకు ఎకరానికి రూ. 40వేలు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర వ్యవసాయ కమిషనర్‌కు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్, సహాయ కార్యదర్శి శోభన్, జిల్లా అధ్యక్షుడు ఈదన్న, ఉపాధ్యక్షుడు వీవీ నర్సింహ్మలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీడ్ పంటలకు పుప్పొడి కావడం లేదని వివరించారు. దీనిపై సమగ్ర విచారణ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

విజయవంతం చేయండి



ధరూరు: హైదరాబాద్‌లో వచ్చే నెల 1వ తేదీన నిర్వహించనున్న విద్యార్థి మహా గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సురేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నరేష్, పరమేష్, తిమ్మప్ప, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులను ఆదుకోవాలి



గద్వాల అర్బన్: విత్తన పత్తి పంట వేసి మూడు నెలలైనా పుప్పొడి రాక రైతులు నష్టపోతున్నారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ అన్నారు. శుక్రవారం పరుమాల గ్రామంలోని పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయా విత్తన కంపెనీలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో సుమారు 15ఎకరాలకు పైగా విత్తన పత్తిని సాగు చేశారని, క్రాసింగ్ సమయం మించిపోయిన ఇప్పటికీ పుప్పొడి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సమితి నాయకులు బుచ్చిబాబు, లవన్న, తిమ్మప్ప, ప్రేమ్ రాజ్, గోపాల్, పరుశ రాముడు, రైతులు తదితరులు ఉన్నారు.

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

గద్వాల అర్బన్: మెడికల్ కళాశాల కల సాకారం చేసిన సీఎం కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే విధంగా జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు చేయడం శుభపరిణామన్నారు. సమావేశంలో గ్రంథాలయ అధికారి రామాంజనేయులు, బీఆర్‌ఎస్ శేఖర్ ఉన్నారు.

ఇంకుడు గుంతలు తప్పనిసరి

శాంతినగర్: గ్రామాల్లోని డ్రెయినేజీ కాల్వల చివరన ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్, ఉపాధి హామీ సిబ్బందికి జెడ్పీ సీఈఓ ముషాహిదాబేగం సూచించారు. శుక్రవారం వడ్డేపల్లి మండలంలోని బుడమర్సులో సర్పంచ్ తిమ్మప్ప అధ్యక్షతన నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికి ఇంకుడు గుంతలు, రోడ్లకు ఇరువైపులా మొక్కల పెంపకం, సెగ్రిగేషన్ షెడ్లలో ఎలాంటి చర్యలు చేపట్టాలనే విషయాలపై సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆమె వెంట ఎంపీడీఓ రవీంద్ర, ఎంపీఓ తిరుపతన్న, ఏపీఓ విజయలలిత, పంచాయతీ కార్యదర్శి సత్యకి, ఉపాధి హామీ పథకం సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ ముషాహిదాబేగం

ఉండవెల్లి: మండలంలోని కలుగోట్ల శివారులోని మొక్కలను సంరక్షించాలని కూలీలకు జెడ్పీ సీఈఓ ముషాయిదాబేగం అన్నారు. శుక్రవారం కలుగోట్ల శివారులో మొక్కలు నాటుతున్న ఉపాధి కూలీలలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అదేవిధంగా బొంకూరు, కలుకుంట్ల, మద్దూరు, శాంతినగర్ వెళ్లే రహదారిగుండా మొక్కలను పరిశీలించారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

గద్వాల అర్బన్: ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు పోరాడుతామని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ సర్కిల్‌లో శుక్రవారం 29వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మన్యం, ఏలీషా, ఆంజనేయులు, పరుశరాము, విజయ్, రంజిత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్: పట్టణంలోని మాధవకృష్ణ ఆస్పత్రిలో శుక్రవారం 29వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణమాదిగ జన్మదినం సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కొంకల భీమన్న ఆధ్వర్యంలో ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు పైపాడు ఏసేపు మాదిగ, దండోరా వడ్డేపల్లి మండల అధ్యక్షుడు రాజశేఖర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు రామాపురం రాముడు, డాక్టర్ మాధవకృష్ణ పాల్గొన్నారు.

గట్టు: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం కలిసి కట్టుగా పోరాడుదామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పాగుల రాజేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండావిష్కరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇమ్మానియేలు, మోషన్న, బల్గెర ముక్కెరన్న, ఏసన్న, గోపాల్, యోహాన్, నర్సింహులు, అంజనేయులు,రాజేష్, చిన్న తిమ్ములు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పె సమీక్ష

అయిజ: మున్సిపాలిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య మున్సిపల్ అధికారులు, బిల్ కలెక్టర్లు, మహిళా సంఘాల ఆర్‌పీలతో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో భాగంగా అయిజ మున్సిపాలిటీకి మంచి ర్యాంక్ రావడానికి ఒక్కొక్కరు 500 మందితో ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ గోపాల్, మేనేజర్ రాజేష్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న, జూనియర్ అసిస్టెంట్ విజయ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సురేష్, బిల్ కలెక్టర్లు, మహిళా సంఘాల ఆర్‌పీలు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలో చెత్త సేకరణ, స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ పథకంపై సీఆర్‌డీ విజిలెన్స్ రాష్ట్ర అధికారి రమణ ప్రజల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు కాలనీలో ఆయన పర్యటించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఈ నెల 15న కేంద్ర బృందం గ్రామంలో పర్యటిస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి, ఎంపీఓ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఏపీఎం మారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ నర్సయ్య

లేఅవుట్ తర్వాత ప్లాట్లు పంపిణీ చేయాలి

కేటీదొడ్డి: రెవెన్యూ అధికారులు లేఅవుట్ చేసిన తర్వాతనే పేదలకు ప్లాట్లు పంపిణీ చేయాలని సర్పంచ్ జయమ్మ, బీజేపీ మండల అధ్యక్షుడు మహనంది రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలోని మండల రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు సమక్షంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపరిధిలోని సర్వే నెంబర్ 47లో గల 4–07 ఎకరాల భూమిలో ప్లాట్లు పంపిణీ చేయడానికి తహసీల్దార్ సుందర్‌రాజు, ఆర్ఐ ఉదయ్ స్థలాన్ని గుర్తించారు. సుమారు 400లకు పైగా దరఖాస్తులు వచ్చాయని కాని ప్రభుత్వం ఇస్తున్న ప్లాట్లు ఎంత మందికి పంపిణీ చేస్తారో తెలపాలని గ్రామస్తులు కోరారు. లేఅవుట్ చేసిన తర్వాత ప్లాట్లు పంపిణీ చేస్తామని అధికారులు తెలపడంతో గ్రామస్తులు శాంతించారు.

మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలి

అయిజ: మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో మిషన్ భగీరథ పనులను వెంటనే పూర్తిచేయాలని మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని 12 వార్డులో ఆయన పర్యటించారు. ఆయా కాలనీల్లో ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజేష్, వార్డు అధికారి భరత్, వాటర్ లైన్ మెన్ నరసింహులు, బిల్ కలెక్టర్లు అజ్మీర్ ఖాజా, నాగరాజు, నరేష్, మహేంద్రనాథ్ అడివన్న, ఆంజనేయులు, వీరేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

గట్టు: మండలంలోని చిన్నోనిపల్లె రిజర్వాయర్ నుంచి బోయలగూడెం వరకు బీటీ రోడ్డు పనులను శుక్రవారం ఎంపీపీ విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ సుమతిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ బీటీ రోడ్డు పూర్తైతే అంతంపల్లి, లింగాపురం, చిన్నోనిపల్లె, బోయలగూడెం గ్రామాలకు ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పంచముఖి పుణ్య క్షేత్రానికి వెళ్తేందుకు భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో లింగాపురం సర్పంచ్ సూర్యగౌడ్, బోయలగూడెం సర్పంచ్ రాణి, రామాంజనేయులు, మహేశ్వర్‌రెడ్డి, వేమారెడ్డి, ఖాసీం, భీమేష్, జయరాంగౌడ్, బడేసాబ్, రఘునారెడ్డి, వీరేష్‌గౌడ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ

బస్టాండ్‌లో ముళ్ల పొదల తొలగింపు

ధరూరు: మండల కేంద్రంలోని బస్టాండును ఆర్టీసీ కంట్రోలర్ వెంకట్రాములుతో కలిసి సర్పంచ్ పద్మమ్మ, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతిరెడ్డిలు పరిశీలించారు. శుక్రవారం బస్టాండ్‌లో చేపట్టిన ముళ్ల పొదల తొలగింపు పనులను వారు పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అధునాతన మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మిస్తామని కార్యదర్శి తెలిపారు. బస్టాండ్‌కు పేయింటింగ్ పనులు రెండు రోజుల్లో వేస్తామని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. చేయాల్సిన పనులపై గద్వాల ఆర్టీసీ డిపో మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడారు.



ముళ్ల పొదలను తొలగిస్తున్న జేసీబీ

ఎమ్మెల్యే విరాళం

కేటీదొడ్డి: మండలంలోని పూజారితండాలో నూతనంగా నిర్మిస్తున్న సేవలాల్ ఆలయానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వ్యక్తిగతంగా రూ. లక్ష విరాళంగా అందజేశారు. జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు ఆలయ నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యేను కోరగా ఆయన స్పందించి రూ.లక్ష అందించారు. దీంతో శుక్రవారం సర్పంచ్ జమునకు జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు చెక్కు అందజేశారు. ఉరుకుందు, హనుమంతు, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.